క్లుప్తంగా

శ్రీకాకుళం వెళ్లి పెన్షన్ అందజేత



గుడివాడ టౌన్: అనారోగ్యంతో బాధపడుతూ శ్రీకాకుళం జిల్లా రాగోలు జెమ్స్ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్న వ్యక్తికి పెన్షన్ పంపిణీ చేశారు. గుడివాడ 16వ వార్డుకు చెందిన తిమ్మిరి సరస్వతి కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆమెను వైద్య సేవల కోసం జెమ్స్‌కు తరలించగా 16వ వార్డు ద్రోణాదుల వారి వీధికి చెందిన వలంటీరు జె.దేవి గురువారం ఆసుపత్రికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు. వలంటీర్ సేవలను స్థానికులు అభినందించారు.

సమయపాలన పాటించాలి



ముదినేపల్లి రూరల్: ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యాబోధన చేయాలని ఎంఈఓ కె.నరేష్‌కుమార్ సూచించారు. ముదినేపల్లి మండలం కోమర్రు ప్రాథమిక పాఠశాలను గురువారం ఆయన తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల మానసిక సామర్థ్యాలకు అనుగుణంగా బోధన చేయాలని సూచించారు. మెనూ సక్రమంగా అమలుచేస్తూ నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలన్నారు. రికార్డులు తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. పాఠశాల ప్రగతిని ఉపాధ్యాయుడు ఆర్.శ్రీనివాసరావు వివరించారు.

విద్యార్థి విద్యకు వితరణ



పామర్రు: కొండాయపాలెం గ్రామానికి చెందిన పేద విద్యార్థి ఏడాది స్కూల్ ఫీజును మనం-వనం స్వచ్ఛంద సంస్థ ద్వారా గురువారం అందజేశారు. మనం-వనం ఫౌండేషన్ డైరెక్టర్ శ్రీనివాసరావు సౌజన్యంతో కొండాయపాలెంకు చెందిన యద్దనపూడి పుష్పలత అనే పేద విద్యార్థి ఓ ప్రైవేట్ స్కూల్లో చదువుతోంది. ఆమె చదువు నిమిత్తం రూ.18 వేలను అందజేసి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థి తల్లికి నగదును అందజేశారు.

విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తం

ముదినేపల్లి రూరల్ : వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ ఏఈ పేర్ని రవికుమార్ సూచించారు. తన కార్యాలయంలో గురువారం మాట్లాడుతూ విద్యుత్ పరికరాలను ఉపయోగించేటప్పుడు నిర్లక్ష్యం చూపొద్దన్నారు. సరైన అవగాహన, అనుభవం లేని వ్యక్తులతో విద్యుత్ పరికరాలను మరమ్మతులను చేయించడం తగదన్నారు. వర్షాకాలంలో తడిగా ఉన్న పరికరాలను తాకకూడదని, గాలులు వీచి కరెంట్ స్తంభాలు, వైర్లు పడిపోతే సమీప విద్యుత్ సిబ్బందికి లేదా సబ్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. నాణ్యమైన మోటార్లు, ఫ్యాన్‌సెట్లు మాత్రమే వినియోగిస్తూ భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా విద్యుత్ వైర్లను వాడాలన్నారు.

వేంకటేశ్వరుడికి ప్రత్యేక పూజలు



రాపర్ల(పామర్రు): ఆషాఢ మాసం బహుళ తదియ గురువారం శ్రవణ నక్షత్రం సందర్భంగా స్థానిక ఆలయంలో వేంకటేశ్వరుడికి విశేషంగా అభిషేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత స్వామికి పంచామృతాలు, నవరసాలతో నవవిధ సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు చేశారు. ఆలయ అర్చకులు బృందావనం పద్మాకర్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుడు కాకర్ల బలరామమూర్తి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం రూ.5.63 లక్షలు

గుడివాడ టౌన్: స్థానిక జగన్నాథపురం పాటి మీద వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో హుండీల ద్వారా భక్తులు సమర్పించిన కానుకల ఆదాయం రూ.5,63,055 వచ్చినట్లు ఆలయ ఈఓ నటరాజన్ షణ్ముగం తెలిపారు. ఆలయ తనిఖీ అధికారి సుధాకర్ ఆధ్వర్యాన భక్తుల సమక్షంలో గురువారం లెక్కింపు జరిగింది. నాలుగు నెలల ఇరవై రోజుల్లో భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించారు.

అర్హులకు లబ్ధి చేకూర్చడమే లక్ష్యం

ఎమ్మెల్యేలు అనిల్‌కుమార్, డీఎన్నార్

కొండిపర్రు(పామర్రు): జగనన్న సురక్ష ద్వారా అర్హుల కుటుంబాలకు లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. కొండిపర్రు గ్రామ సచివాలయం వద్ద గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకంతో ఎంతో మంది పేదలకు న్యాయం జరుగుతోందన్నారు. అర్హత ఉండి పథకాలు పొందలేని వారికి ఇది సదవకాశమన్నారు. శిబిరాల్లో 11 రకాల సర్టిఫికెట్లు, సర్వీసులు జారీ చేస్తున్నారన్నారు. క్యాంపు సమయంలో యూజర్ చార్జీలు లేకుండా సర్వీసు అందజేస్తున్నామని చెప్పారు. అనంతరం అర్హులైన 1369 మంది లబ్ధిదారులకు పలు రకాల ధ్రువీకరణ పత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీలు తలారిమహేష్, తాడిశెట్టి శ్రీనివాసరావు, రత్నకుమారి, కోఆప్షన్ సభ్యులు ఎండీ హస్మతుల్లా, మండల ఆర్బీకే అధ్యక్షులు ఆరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి, తహసీల్దార్ వీవీ భరత్‌రెడ్డి, ఎంపీడీవో రామకృష్ణ, పార్టీ నేతలు పాల్గొన్నారు.

గుడివాడరూరల్(గుడ్లవల్లేరు): కొత్తవరం సచివాలయం-2లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా 11రకాల పౌర సేవలకు సంబంధించి తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్‌మస్తాన్ ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో డీటీ కనకదుర్గ, పీఏసీఎస్ అధ్యక్షుడు వడ్లమూడి చిన్ని, పంచాయతీ కార్యదర్శి ఉమామహేశ్వరరావు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



వెంట్రప్రగడలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్, ఆర్డీఓ పద్మావతి

పమిడిముక్కల: అగినపర్రు సచివాలయంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే అనిల్‌కుమార్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుధా ప్రవీణ్, తహసీల్దార్ రాజ్యలక్ష్మి, వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, సర్పంచ్ కోట మణిరాజు, ఎంపీటీసీ జురుధువరపు శృతి, మండల పార్టీ అధ్యక్షుడు యలమంచిలి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

వెంట్రప్రగడ (పెదపారుపూడి): మండలంలోని వెంట్రప్రగడ కళ్యాణ మండపంలో సచివాలయం-2 జగనన్న సురక్ష క్యాంపు కార్యక్రమాన్ని గుడివాడ ఆర్డీవో పద్మావతితో కలిసి ఎమ్మెల్యే అనిల్‌కుమార్ ప్రారంభించారు. జగనన్న సురక్ష ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, ఎంపీటీసీలు జాజుల శ్రీనివాసరావు, చదవలవాడ పద్మజ, ఎంపీడీవో టి.సీతామహాలక్ష్మి, తహసీల్దార్ వి. నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోండి

మండవల్లి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్షను వినియోగించుకోవాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. మండవల్లి మండలం ఇంగిలిపాకలంక గ్రామ సచివాలయంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ.5 లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. జెడ్పీటీసీ ముంగర విజయనిర్మల, సర్పంచ్ ఘంటసాల రత్నకుమారి, ఎంపీటీసీ సభ్యురాలు మోరు వెంకటరమణ, ఉప సర్పంచ్ ముద్రబోయిన నాగేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



బొమ్మినంపాడులో సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

ముదినేపల్లి రూరల్: ముదినేపల్లి మండలం బొమ్మినంపాడులో గురువారం జగనన్న సురక్ష గ్రామసభ నిర్వహించారు. ఎమ్మెల్యే డీఎన్నార్ మాట్లాడుతూ 11 రకాల సేవలను సత్వరమే అందిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, సర్పంచ్ దారం సుధారాణి, ఎంపీటీసీ సభ్యురాలు దాసరి అరుణకుమారి, ఉపసర్పంచ్ పాలంకి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గుడివాడరూరల్: మండలంలోని మల్లాయపాలెం సచివాలయం వద్ద గురువారం నిర్వహించిన జగనన్న సురక్షలో ఎంపీపీ గద్దె పుష్పరాణి పాల్గొన్నారు. తొలుత గ్రామంలో బాబూ జగ్జీవన్‌రాం చిత్రపటానికి జెడ్పీటీసీ సభ్యుడు గోళ్ల రామకృష్ణ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్‌తో కలసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ సేవలు ప్రజల ముంగిటే అందుతున్నాయన్నారు. ఎంపీడీవో వెంకటరమణ, తహసీల్దార్ ఆంజనేయులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

భట్లపెనుమర్రు(మొవ్వ): భట్లపెనుమర్రు గ్రామంలో సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ కొండేటి ఇందిర అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శిబిరంలో 527 ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మట్టా ఇందిర, తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్, ఎంపీడీఓ సుధాప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

గుడివాడ టౌన్: స్థానిక 5వ వార్డు సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. అసిస్టెంట్ సిటీ ప్లానర్ వై.రాంబాబు, ఆర్ఐ నాగబాబు, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, జేసీఎస్ దుడ్డు వెంకటేశ్వరరావు(చిన్నా) ఆధ్వర్యాన జరిగిన కార్యక్రమంలో 303 మంది లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

105 మందికి ధ్రువీకరణ పత్రాలు

గుడివాడ టౌన్(నందివాడ): తమిరిశ గ్రామ సచివాలయం వద్ద గురువారం ఆర్డీఓ పి.పద్మావతి, మండల ప్రత్యేక అధికారి ఆర్.వెంకట్రావు ఆధ్వర్యంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 105 మంది లబ్ధిదారులకు వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ వి.భవన్నారాయణ, ఎంపీడీఓ కేవీ కోటేశ్వరరావు, ఈఓపీఆర్డీ జి.శ్రీనివాసరావు, ఎంపీపీ పెయ్యల ఆదాం తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ప్రజలకు రక్ష

కైకలూరు: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఇంటి వద్దకే ధ్రువపత్రాలు అందిస్తూ ప్రజలకు రక్షగా నిలుస్తోందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. కైకలూరు మండలం చటాకాయి గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఇద్దరూ విడివిడిగా గురువారం పాల్గొన్నారు. అనంతరం ధ్రువపత్రాలను అందజేశారు. ఎంపీపీ అడవి కృష్ణ, నియోజకవర్గ ప్రత్యేకాధికారి, ఏలూరు జిల్లా, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ జయప్రకాష్, సర్పంచ్ ఘంటసాల శేషారావు, ఎంపీటీసీ సభ్యురాలు సైదు లక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు భట్రాజు శివాజీ తదితరులు పాల్గొన్నారు.

● కలిదిండి మండలం మట్టగుంటలో నిర్వహించిన ధ్రువపత్రాల పంపిణీలో ఎమ్మెల్యే డీఎన్నార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం మొక్కనాటారు. కార్యక్రమంలో ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, కలిదిండి ఏఎంసీ చైర్మన్ ఐనాల బ్రహ్మాజీరావు, సర్పంచ్ అంద్రాజు రత్నమణి, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు తిరుమాని రమేష్, సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షులు గద్దె ఆనంద్ కుమార్, ఎంపీటీసీ సభ్యులు రావాడి బాలు, ఇమ్మనేని లక్ష్మణరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు నామాని అన్నవరం తదితరులు పాల్గొన్నారు.



చటాకాయిలో ధ్రువపత్రాలను అందిస్తున్న ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ

జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు కృషి

జగ్జీవన్‌రామ్ వర్ధంతిలో ఎమ్మెల్యే అనిల్‌కుమార్

పామర్రు: జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు కృషి చేయాలని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. రాజ్యాంగం బలహీన వర్గాలకు కల్పించిన హక్కుల అమలు కోసం తన జీవితాంతం శ్రమించిన మహోన్నత నాయకుడు బాబు జగజ్జీవన్‌రామ్ అని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. నియోజకవర్గంలో గురువారం మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి జరిగింది. పామర్రులోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో, చాట్లవానిపురంలోని జగ్జీవన్‌రామ్ చిత్రపటం, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళిత జాతి ముద్దుబిడ్డ బాబూ జగజ్జీవన్‌రామ్ అని తెలిపారు. ఉప ప్రధానిగా దళితుల అభివృద్ధికి ఆయన చేసిన సేవలు నిరుపమానం అన్నారు. దళిత జాతికి చేసిన కృషికి గుర్తింపుగా బీజేఆర్‌కు 'భారత రత్న' బిరుదు ఇచ్చి గౌరవించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీలు శ్రీనివాసరావు, రత్నకుమారి, మండల ఆర్‌బీకే చైర్మన్ శ్రీనాథ్‌రెడ్డి, మండల కోప్షన్ సభ్యులు ఎండీ హస్మతుల్లా తదితరులు పాల్గొన్నారు.

తోట్లవల్లూరులో ..

తోట్లవల్లూరులో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి జెడ్పీటీసీ జొన్నల రామ్మోహన్‌రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, మండల పార్టీ అధ్యక్షులు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ నడకుదురు రాజేంద్ర, పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు మోర్ల రామచంద్రరావు, వైస్ ఎంపీపీలు కళ్లం సాంబశివారెడ్డి, వెంకటేశ్వరరావు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

● బల్లిపర్రు గ్రామంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పెదపూడి దిలీప్‌కుమార్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో సాల్మన్ కొల్లాబత్తుల, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. స్థానిక నాలుగురోడ్ల కూడలి వద్ద జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పచ్చిగళ్ల దేవానందరావు, ఆర్ వెంకటేశ్వరరావు, జువ్వనపూడి సురేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గుడివాడ టౌన్: బాబు జగ్జీవన్‌రామ్ 37వ వర్ధంతి గురువారం పట్టణంలో నిర్వహించారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఆయన చిత్రపటానికి వైఎస్సార్‌సీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ఎస్సీసెల్ పట్టణ ప్రధాన కార్యదర్శి మామిళ్ల ఎలీషా, వెంపటి సైమన్, విక్టర్ పాల్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక గుడ్‌మెన్ పేటలోని బాబూ జగజ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగిన వర్ధంతిలో టూటౌన్ సీఐ తులసీధర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో సంఘ రాష్ట్ర కార్యదర్శి కంచర్ల సుధాకర్, అత్తాటి సాల్మన్, చాట్ల అజయ్, గంధం సైమన్‌బాబు తదితరులు పాల్గొన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

వెంట్రప్రగడ (పెదపారుపూడి): మండలంలోని వెంట్రప్రగడ పూలవర్తి గూడెం, భూషణగుళ్లలో బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి గురువారం ఘనంగా నివాళ్లర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, పామర్రు మార్కెట్ యార్డు డైరెక్టర్ చీకుర్తి వరప్రసాద్, మండల సచివాలయాల కన్వీనర్ జాజుల చిన్నారి, మండల ఎస్సీ సెల్ కన్వీనర్ దొండపాటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



చాట్లవానిపురంలో జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్



ముదినేపల్లిలో జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం



జగ్జీవన్‌రామ్‌కు నివాళులు అర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

మొవ్వ: మొవ్వ మండలంలో జగ్జీవన్‌రామ్ వర్ధంతి నిర్వహించారు. ఇందులో భాగంగా కాజ, భట్లపెనుమర్రు గ్రామాల్లోని జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమారీ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పూలమాలలేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో జెడ్పీటీసీ రాజులపాటి పార్వతి, ఎంపీపీ కొండేటి ఇందిర, సర్పంచ్‌లు కొడాలి భవాని, మట్టా ఇందిర తదితరులు పాల్గొన్నారు.

పమిడిముక్కల: పమిడిముక్కలలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఎమ్మెల్యే అనిల్‌కుమార్ పూలమాలలు వేశారు. కార్యక్రమంలో తోట్లవల్లూరు జెడ్పీటీసీ జొన్నల రామ్మోహనరెడ్డి, వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, ఎంపీటీసీ గుర్విందపల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు.

ముదినేపల్లి రూరల్ : మాదిగ దండోర నియోజకవర్గ కన్వీనర్ పరిసిపోగు ప్రసాద్ ఆధ్వర్యంలో ముదినేపల్లి అంబేడ్కర్‌నగర్ కాలనీలో జగ్జీవనరామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గోన దావీదు, సీహెచ్ జోజి, గోన సురేష్, దళిత నేతలు పాల్గొన్నారు. శ్రీహరిపురం శివారు చేవూరుపాలెం, బొమ్మినంపాడు శివారు ఆదర్శనగర్‌లో దళిత నేతల ఆధ్వర్యాన వర్ధంతి వేడుకలు నిర్వహించారు.

కైకలూరు: జాన్‌పేటలో బాబు జగ్జీవన్‌రాం విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ నేతలు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సంఘ నాయకులు, కార్యకర్తలు పి సద్గుణరావు, కొడాలి సుదర్శనం, కొదమల ప్రకాష్, గోన శరత్ తదితరులు పాల్గొన్నారు.

పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్ వ్యాక్సిన్

గుడివాడ టౌన్: ప్రపంచ జూనోసిస్ డే పురస్కరించుకుని గురువారం స్థానిక వెటర్నరీ పాలీక్లినిక్(పశువైద్యశాల)లో పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్ (పిచ్చి వ్యాధి నివారణ) టీకాలను వేశారు. జిల్లా పశువైద్య శాఖాధికారి డాక్టర్ ఎంఎస్ఏ దివాకర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. టీకాల ఆవశ్యకతను కుక్కల యజమానులకు వివరించారు. జంతువులకు వచ్చే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. మొత్తం 350 పెంపుడు కుక్కలకు టీకాలు వేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో డెప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రత్నశ్రీ, వైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గుడివాడరూరల్(గుడ్లవల్లేరు): మనుషులతో సమానంగా జంతువులను ప్రతి ఒక్కరూ ప్రేమతో చూడాలని లయన్స్ క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ వైపీసీ ప్రసాద్ అన్నారు. స్థానిక పశువైద్యశాల వద్ద జోనోసిస్ డే సందర్భంగా పెంపుడు కుక్కలకు ఉచితంగా వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ శిబిరంలో జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి ఎంఎస్ఏ దివాకర్ పాల్గొని యాంటీ రేబిస్ టీకాలను వేశారు. శిబిర నిర్వాహకుడు చిట్టిబాబును, జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి దివాకర్‌ను లయన్స్‌క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు బొర్రా నాగేశ్వరరావు, కార్యదర్శి చలసాని శ్రీధర్, ట్రెజరర్ మేరుగు పెరుమాళ్ల తదితరులు పాల్గొన్నారు.

పామర్రు: స్థానిక పశువైద్యశాలలో ప్రపంచ జూనోసిస్ దినోత్సవం పురస్కరించుకుని 90 పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్ వ్యాక్సిన్లు వేశారు. పశు సంవర్ధక శాఖ ఏడీ చిమటా శశికుమార్, కేఎస్ కోటిరెడ్డి, బాషా, సాయివర్ధన్‌రెడ్డి, గోపి స్థానికులు పాల్గొన్నారు. జమీదగ్గుమిల్లిలోని పశువైద్యశాలలో డాక్టర్ రామాంజనేయులు ఆధ్వర్యంలో కుక్కలకు టీకాలు వేశారు.

మండవల్లి: స్థానిక పశువైద్యశాల వద్ద మండలంలోని 162 పెంపుడు కుక్కలకు ఉచితంగా యాంటీ రేబిస్ వ్యాక్సిన్ వేసినట్టు మండవల్లి ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ డీవీ వరప్రసాద్ గురువారం పేర్కొన్నారు. ఉచిత యాంటీ రేబిస్ టీకాల శిబిరం వారం పాటు కొనసాగిస్తామన్నారు.

కైకలూరు పరిధిలో 218 కుక్కలకు టీకాలు

కైకలూరు: కైకలూరు ప్రాంతీయ పశువైద్యశాల పరిధిలో గురువారం 218 కుక్కలకు యాంటీ రేబిస్ వ్యాక్సిన్లు ఉచితంగా పంపిణీ చేశామని కైకలూరు ప్రాంతీయ పశువైద్యశాల సహాయసంచాలకులు డాక్టర్ పఠాన్ మస్తాన్ ఖాన్ తెలిపారు. కైకలూరులో 82, శీతనపల్లిలో 22, కోరుకొల్లులో 32, సానారుద్రవరంలో 40, కలిదిండిలో 42 వెరసి 218 ఆయా పశువైద్యశాలల్లో పెంపుడు కుక్కలకు వ్యాక్సిన్లు వేశామన్నారు. పశువైద్యులు నున్న ఫణింద్రబాబు, ప్రహర్ష పాల్గొన్నారు.

కానుకొల్లులో..

కానుకొల్లు పశువైద్యశాలలో గురువారం జూనోసిస్ దినోత్సవం సందర్భంగా పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్ వ్యాక్సిన్ టీకాలు వేశారు. సర్పంచ్ నాగదాసి థామస్, పశువైద్యాధికారి రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.



టీకాలు వేస్తున్న పశువైద్య శాఖాధికారులు



జమీదగ్గుమిల్లిలో ..

నవరత్నాలతో సంక్షేమ కాంతులు



కాజలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అనిల్ కుమార్

కాజ(మొవ్వ): సీఎం వైఎస్ జగన్‌మోహన రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలతో పేదల ఇళ్లల్లో సంక్షేమ కాంతులు విరజిల్లుతున్నాయని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. మొవ్వ మండలం కాజ సచివాలయం-1 పరిధిలోని మందపాలెంలో గురువారం గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అనిల్‌కుమార్ పార్టీ నాయకులు, అధికారులతో కలిసి నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా.. లేదా.. అని అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆయా కుటుంబాలకు ఏ మేరకు లబ్ధి చేకూరిందో వివరిస్తూ బ్రోచర్‌ను అందజేశారు.

స్థానికులు పలు సమస్యలు పరిష్కరించాలని ఆయనకు విజ్ఞప్తి చేయగా సానుకూలంగా స్పందించారు. కార్యక్రమాలో ఎంపీపీ కొండేటి ఇందిర, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు వేమూరి పరిశుద్ధరాజు, సర్పంచ్ కొడాలి భవాని, ఎంపీటీసీ పేకేటి వెంకట లక్ష్మి, ఉప సర్పంచ్ మంద శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయులు, సచివాలయాల మండల కన్వీనర్ సమ్మెట ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

లాల్వ డ్రెయిన్‌కు తూములు ఏర్పాటు చేయండి

కైకలూరు: కలిదిండి ప్రారంభంలో లాల్వ కాలువకు తూములు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ డ్రెయినేజీ అధికారులను గురువారం ఆదేశించారు. కలిదిండి మీదుగా వెళ్లిన ఆయనకు రైతులు తూముల సమస్యను వివరించారు. దీంతో ఆయన సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. అనంతరం గుర్వాయిపాలెంలో ఇటీవల డయాలసిస్ చేయించుకున్న చాబత్తిన నాగరాజు భార్య సుజాతకు మేక భోగేశ్వరరావు ఆర్థిక సహకారంగా ఇచ్చిన నగదును ఎమ్మెల్సీ అందించారు. కార్యక్రమంలో దాసరి క్రాంతి పాల్గొన్నారు.



మంచినీటి పైపులైను ప్రారంభం



కుళాయిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

కైకలూరు: కైకలూరు జగనన్న గ్రీన్ విలేజ్‌లో రూ.5లక్షల నిధులతో ఏర్పాటు చేసిన పైపులైను కుళాయిలను ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ అడివి కృష్ణ, సర్పంచ్ దానం మేరీనవరత్నకుమారి, ఎమ్మెల్యే తనయుడు శ్యామ్ ఫణికుమార్, ఏఎంసీ చైర్‌పర్సన్ దాండే పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

ఏడుగురు జూదరుల అరెస్ట్

గుడివాడ టౌన్(నందివాడ): ఏడుగురు జూదరులను అరెస్ట్ చేసినట్లు నందివాడ ఎస్సై పి.శిరీష గురువారం తెలిపారు. నందివాడ మండలం తమిరిశ గ్రామ శివారు నక్కావారిపాలెంలో పేకాడుతున్నట్లు సమాచారం అందడంతో ఏడుగురిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.1840 నగదు స్వాధీనపర్చుకున్నట్లు ఆమె తెలిపారు. జూదరులను శుక్రవారం కోర్టులో హాజరుపరుస్తామని పేర్కొన్నారు.

శ్యామలాంబకు ఆషాఢ సారె



కైకలూరు: ఆషాఢమాసం సందర్భంగా కైకలూరు శ్యామలాంబ తల్లి, పార్వతీ సమేత రామలింగేశ్వరులకు ఆషాఢమాస సారెను కైకలూరు వెలంపేట మహిళలు గురువారం సమర్పించారు. ఆలయ ఈఓ వీఎన్‌కే శేఖర్ మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 10 గంటలకు శ్యామలాంబ వస్థానంలో లక్ష విరజాజుల పూజ చేయనున్నట్టు తెలిపారు. భక్తులంతా హాజరు కావాలని కోరారు.

అంగన్‌వాడీ సెంటర్ సందర్శన

మండవల్లి: మండవల్లి అంగన్‌వాడీ సెంటర్-1ను సర్పంచ్ మెండా ఝాన్సీ గురువారం సందర్శించారు. పిల్లలు, బాలింతలకు, బాలామృతం, కోడిగుడ్లు, పాలు అందజేశారు. ఐరన్ సిరప్ డ్రాప్స్ వేశారు. మెండా సురేష్, ఆశావర్కర్, వలంటీర్లు పాల్గొన్నారు.